క్లుప్తంగా

ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఈ నెల 8వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (మల్టీ పర్పస్)లో ఏర్పాటు చేస్తున్న సభ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. సభ సమావేశానికి రానున్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని గొట్టమిట్ట గ్రామంలోని బాలాంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంటేశ్వర్‌రెడ్డి రూ.20వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో రెడ్డి జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు వట్టిపల్లి రాజిరెడ్డి, నెలికొండి సురేందర్‌రెడ్డి, పాకాల రాజిరెడ్డి ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠోత్సవానికి..

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మధిర కోలోని వంపులో జరుగుతున్న ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాల నిర్వహణకు సోమవారం ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ రూ.40వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కంకణాల మల్లేశం, సీనియర్ నాయకుడు ఈగ స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

పొట్లపల్లి హుండీ ఆదాయం రూ.4.60లక్షలు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించినట్లు ఓఈ విశ్వనాథశర్మ తెలిపారు. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 6వరకు నెలరోజుల ఆదాయం రూ.4,63,986లు వచ్చిందని వీటిని కెనరా బ్యాంకు ఆలయ ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. సత్యసాయి సేవా సమితి, గోమాత భజన మండలి, వాసవి, వనితా క్లబ్, అలివేలు మంగ భజన మండలి మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా బీరప్ప కల్యాణం



కామరాతి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ కృష్ణారెడ్డి, తదితరులు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామంలో మూడు రోజులుగా కొనసాగుతున్న బీరప్ప(పెద్ద) ఉత్సవాల్లో భాగంగా సోమవారం కామరాతి సహిత బీరప్ప కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మందపై సరుగు వేసే కార్యక్రమాని నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన ఎంపీపీ కృష్ణారెడ్డిని కురుమ కులస్తులు శాలువాతో సన్మానించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు రామనామాల అందజేత

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలో త్వరలో జరగనున్న సీతారామాలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు కోటి 16లక్షల లిఖిత రామనామాలను అందించి తన భక్తిని చాటుకున్నాడు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు కోటి 16లక్షల రామనామాలను అందించడం అభినందనీయమన్నారు. అదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని 50 ఆలయాలకు లిఖిత రామనామాలను అందించిన ఘనత రామకోటి రామరాజుదేనని కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కాల్వ శ్రీధర్‌రావు, గాడిపల్లి భాస్కర్, ఎస్సీ శ్రీనివాస్, గోలి సంతోష్, తూం శ్రీధర్, రమేశ్, బలరాం, హరిచంద్రం పాల్గొన్నారు.

చిగురుమామిడిలో వ్యవసాయ మార్కెట్

హుస్నాబాద్: హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని తిరుపతిరెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆమోదించారు.మార్కెట్ యార్డులోని విద్యుత్ స్తంభాల ఎత్తు పెంచి, లూజ్‌లైన్లను సరిచేయడం, యాసంగి సీజన్‌లో మార్కెట్ యార్డులో మొక్కజొన్న క్రయ విక్రయాలు జరపాలని తీర్మానించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయాలు, చిగురుమామిడిలో సబ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని చర్చించారు. 2023-24 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలు చేసి సంచాలకుడు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్‌కు పంపించేందుకు పలు అంశాలపై తీర్మానం చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రజిత, మార్కెట్ కార్యదర్శి సుజన్‌బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సన్మానం, మొమెంటోల అందజేత

ములుగు(గజ్వేల్): సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, చదువు, ఆత్మవిశ్వాసం, సంకల్ప బలంతో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నిర్వాహకులు మహిళలను ఘనంగా సన్మానించి మొమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ నర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యవజన కార్యదర్శి జుబేర్‌పాషా, మండల ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, ఎంపీటీసీలు మమత, నవ్యశ్రీ, పోచమ్మ, సర్పంచ్‌లు యాదమ్మనర్సింగరావు, పావని జగదీశ్వర్ రెడ్డి, శైనాజ్‌బేగం, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: మహిళల అభ్యున్నతికి అండగా నిలవాలని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ భవాని, అధ్యాపకులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అన్నారు. మండల పరిధిలోని దుద్దెడలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో మగ్గం వర్కు శిక్షణను పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం తిమోతి, ఎంపీటీసీలు బాలాగౌడ్, శిరీష, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం, ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు(గజ్వేల్): మహిళలను సన్మానిస్తున్న నిర్వాహకులు

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహిళా అధ్యాపకులు షహనకౌసర్, తహసీన్ ఫాతిమా, నవనీత, పద్మరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, ఏజీఎంసీ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్‌రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ కనకచంద్రం, క్రమ శిక్షణా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణతో పాటు అధ్యాపకులు అశోక్, బేతి శ్రీనివాస్, విజయభాస్కర్, రఘురాజ్, గంగాధర్, ప్రసాద్‌కుమార్, రాజశేఖర్, రేవంత్, శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, జూనియర్ అసిస్టెంట్‌లు యూసుఫ్‌బాబ, రమేశ్, రికార్డ్ అసిస్టెంట్‌లు వెంకటేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని రాంపూర్‌లో మహిళా వార్డుసభ్యులతో పాటు పలువురు మహిళా అధికారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ తివారి దినేశ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కార్యదర్శి, పలువురు మహిళ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు గంప రమేశ్ అన్నారు. మండల పరిధిలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఎంపీటీసీ, అంగన్‌వాడీ టీచర్‌లు, 16 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పద్మ, అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రాములు, సురేశ్, సునీత, దేవకి, వాణి పాల్గొన్నారు.

సిద్దిపేటకమాన్: ఆర్టీసీ సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు వహించాలని సిద్దిపేట ఆర్టీసీ డీఎం సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం సిద్దిపేట ఆర్టీసీ డిపోలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. సిబ్బంది అందరూ కష్టపడి డిపోను రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిపినందుకు అభినందనలు తెలిపారు. డిపోలో అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లు కుమారి, జ్యోతిలను సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రతిరోజు సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు ప్రయాణం చేస్తూ ఆర్టీసీని ఆదరిస్తున్న మహిళా ప్రయాణికులు రేణుక, అరుణ, స్వాతిలను సన్మానించి, అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం



కొండపాక(గజ్వేల్): దుద్దెడలో మహిళలకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంపీపీ సుగుణ

హుస్నాబాద్‌రూరల్: పోతారం(ఎస్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఎంపీపీ లకావత్ మానస హాజరై మాట్లాడుతూ.. ఇంటి పనులకే పరిమితం కాకుండా రాజకీయ, విద్య ఉద్యోగ రంగాల్లో కూడా ఇప్పుడు మహిళలు ముందున్నారని చెప్పారు. అనంతరం మహిళలను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ దేశిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌రూరల్: మహిళలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



చిన్నకోడూరు(సిద్దిపేట): మహిళలను సన్మానిస్తున్న దృశ్యం



చేర్యాల(సిద్దిపేట): వార్డుసభ్యులు, అధికారులను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు



సిద్దిపేటఎడ్యుకేషన్: మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం

మున్సిపాలిటీలకు నీటి సరఫరా బంద్

చేర్యాల(సిద్దిపేట): ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పట్టణ కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని కుకునూరుపల్లి వద్ద జరుగుతున్న రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల్లో భాగంగా గోదావరి పైప్‌లైన్ తరలింపు పనులు చేస్తున్న కారణంగా నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీటిసరఫరాలో అంతరాయం ఉన్నందున ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కోరారు.

గజ్వేల్: గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలతో పాటు సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలాలకు ఈ నెల 9 నుంచి 11 వరకు నీటి సరఫరాలో అంతరాయం కలగనుందని, ఆయా మండలాలకు చెందిన ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఎస్ఈ టీ.రాజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుకునూర్‌పల్లిలో రైల్వేట్రాక్‌ను హెచ్ఎండబ్ల్యూఎస్ (హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్) లైన్ దాటడానికి మూడురోజుల పాటు పనులు చేపట్టాల్సి ఉందని, దీంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగనుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పన్నులు తగ్గించే వరకు ఉద్యమిస్తాం

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపల్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించే వరకు ఉద్యమిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పెంచిన ఇంటిపన్ను తగ్గించాలంటూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్ అధ్యక్షతన చేపట్టిన మహాధర్నాలో పాల్గొన్న ఆయన జేఏసీ చైర్మన్, పలువురు జేఏసీ, అఖిల పక్ష నాయకులతో కలిసి కమిషనర్ రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో జేఏసీ, అఖిల పక్ష నాయకులు మల్లారెడ్డి, అశోక్, శ్రీనివాస్, నర్సింగరావు, కళావతి, ఆగంరెడ్డి, యాదయ్య, సత్యనారాయణ, భిక్షపతి, నర్సింహ్మారెడ్డి, లింగం, నాగరాజు, వేణు, చిరంజీవులు, రవి, శ్రీధర్, భూమయ్య, నాగరాజు, శ్రీకాంత్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేయాలి

నంగునూరు(సిద్దిపేట): అధిక లాభాలు వచ్చే ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి రైతుకు సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి ఆయిల్‌పామ్ పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుడి కాల్వ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు రావడంతో చెరువులు నిండుతున్నాయన్నారు. భూగర్భజలాలు పెరిగినందున ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ సోమిరెడ్డి, ఎంపీటీసీ తిరుపతి, వెంకట్‌రెడ్డి, మల్లేశం, మల్లయ్య, సిద్ధు, బాబు పాల్గొన్నారు.



ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న సోమిరెడ్డి

ఘనంగా ముందస్తు హోలీ సంబరాలు



రామంచ పాఠశాలలో హోలీ సంబరాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని రామంచ, చిన్నకోడూరు, పెద్దకోడూరు, అనంతసాగర్, రాముని పట్ల ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం ముందస్తుగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సరదాగా గడిపారు. ఉపాధ్యాయులు హోలీ పండగ ఆవశ్యకతను వివరించారు.

భూనిర్వాసితులకు పరిహారం మంజూరు

అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవెల్లి ప్రాజెక్టు కింద ముంపునకు గురైన ఐదు గిరిజన తండాల కుటుంబాలకు ప్రత్యేక పునఃరావాస ప్యాకేజీ కింద రూ.12.50లక్షల పరిహారం అందించేలా తనవంతు కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌లకు ఎంపీపీ మాలోతు లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 185 కుటుంబాలకు గాను 172 కుటుంబాలు పునఃరావాస ప్యాకేజీ చెక్కులను అందుకున్నారన్నారు. ఇంకా మిగిలిన కుటుంబాలు కూడా త్వరలోనే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే ఎస్టీ కార్పొరేషన్ కింద మరో రూ.8లక్షల వరకు లోన్ ఇప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశాలను జారీ చేశారన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన ప్రతీ గిరిజన కుటుంబానికి ఆమె ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలిపారు.

మూడు నెలల్లో సాగునీరు ఇవ్వాలి

హుస్నాబాద్: గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి మూడు నెలల్లో పంట పొలాలకు సాగు నీరు ఇవ్వాలని లేకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆమరణ నిరహార దీక్ష చేపడుతానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో ఆర్యవైశ్య భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో కేసీఆర్ గెలిచి ప్రజలు ఓడిపోతున్నారన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఇష్టమచ్చినట్లు స్క్రిప్ట్ రాసుకొని వ్యక్తులను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నాడన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను బీజేపీ అడ్డుకుంటుందని, వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాడని ఆరోపించాడు. ఇసుక, మట్టి, కంకర విషయంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి కమీషన్లు ఎంత అందాయో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. అలాగే చిగురుమామిడి మండలంలో దాదాపు 300 ఎకరాలు పట్టా భూములను అధికార పార్టీ నాయకులు గుంజుకొని రైతుబంధు ద్వారా లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. గ్రీన్ ట్రిబ్యూనల్‌కు దొంగ లెక్కలు చూపించి, కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, మండల అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు దొడ్డి శ్రీనివాస్, తోట స్వరూప, కోమటి సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్, రాంప్రసాద్, సంపత్ నాయక్, రవీందర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రాంగోపాల్‌రెడ్డి

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

చేర్యాల(సిద్దిపేట): ఇంటిపన్ను విషయంలో చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులు జేఏసీగా ఏర్పడి ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో 1 శాతంగా ఉన్న ఇంటి పన్ను వసూలును మున్సిపల్ అయ్యాక ఎన్నికైన పాలకవర్గం 0.25శాతానికి తగ్గిస్తూ తీర్మానం చేసిందన్నారు. కానీ ఆస్తి విలువ ఈ మధ్య కాలంలో రెండుసార్లు పెరిగిన నేపథ్యంలో కొంత మేర ఆస్తి పన్ను కూడా పెరిగిందన్నారు. ఈ విషయంపై కొంతమంది తమ రాజకీయ లబ్ధికోసం ధర్నా కార్యక్రమం చేపట్టడం సబబుకాదన్నారు. ఇలా తప్పుడు కార్యక్రమాలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ కిష్టయ్య, యూత్ నాలుగు మండలాల ఇన్‌చార్జి అంజయ్య, నాయకులు కృష్ణమూర్తి, తిరుపతి, సిద్దిలింగం, ఎలీషా, భిక్షపతి, చందర్ పాల్గొన్నారు.

డిపో పరిరక్షణకు కృషి చేయాలి

దుబ్బాకటౌన్: దుబ్బాక బస్ డిపోకు చెందిన హన్మకొండ రూట్‌లో నడిచే బస్‌ను సిద్దిపేట డిపోకు ఆర్టీసీ అధికారులు తరలించడం సమంజసం కాదని దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవలే దుబ్బాకలో నూతన బస్టాండ్ ప్రారంభోత్సవం సందర్భంగా 3 కొత్త బస్‌లు ఇవ్వడంతో మంత్రులు ప్రారంభించారని తీరా నెల కూడా గడవకముందే ఇందులో నుంచి ఓ బస్సును సిద్దిపేట డిపోకు తరలించడం వెనుకు కుట్ర దాగి ఉందన్నారు. 3 కొత్త బస్‌లలో 2 లగ్జరి బస్‌లు తిరుపతికి కేటాయించగా ఒక బస్‌ను హన్మకొండకు వేశారన్నారు. ఇంకా నాలుగైదు బస్‌లు కేటాయించి యాదగిరిగుట్ట, వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాలకు బస్‌లు నడుపుతామని చెప్పిన ఆర్టీసీ అధికారులు తీరా ఉన్న ఒక బస్‌ను గుట్టుచప్పుడు కాకుండా సిద్దిపేట డిపోకు తరలించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు స్పందించి డిపో నుంచి తరలించిన బస్‌ను తెప్పించడంతో పాటుగా మరిన్ని బస్‌లు తీసుకొచ్చి పూర్తిస్థాయి డిపోగా పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరారు.లేదంటే డిపో పరిరక్షణకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



మట్టి స్నానం చేసిన దృశ్యం

మట్టితో వినూత్న స్నానం

సిద్దిపేటజోన్: ఇదేంటి అలా ఉన్నారు అని ఆశ్చర్య పోతున్నారా? అవును వారంతా పురాతన ప్రకృతి వైద్య చికిత్స విధానం బాటలో ఇలా మట్టి స్నానం చేశారు. ప్రకృతిపరంగా లభించే మట్టితో పాటు 20 రకాల పండ్ల గుజ్జు, కలమంద, వేప ఆకు పౌడర్, పెరుగు, గోమూత్రం, ఆవు పాలతో కూడిన మిశ్రమాన్ని తయారు చేసి దాన్ని ఒంటికి పూసుకొని మట్టి స్నానం చేశారు. దీంతో రోగనిరోధక శక్తిని పెంపొందించి, చర్మ సంబంధిత వ్యాధుల నివారణ లాంటి ఉపయోగాలు కలుగుతాయి. పట్టణ శివార్లలో వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి స్నాన కార్యక్రమం నిర్వహించారు.

కసితో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి

సిద్దిపేటఎడ్యుకేషన్: నిర్దేశించుకున్న లక్ష్యం కోసం మొండిగా శ్రమిస్తే జీవితంలో సాధించలేనిదంటూ ఏదీ ఉండదని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణురాలు జ్యోతిరెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ అటామస్ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కసితో నాస్తి దుర్భిక్షం అని నమ్మి ముందుకు సాగాలని సూచించారు. ఒక వ్యవసాయ కూలిగా ప్రారంభమైన తన జీవితంలో చిన్న వయస్సులోనే పెళ్లి, సంసార బాధ్యతలతో పాటు అనేక కష్టాలను ఎదుర్కొని ఈరోజు అమెరికాలో ఒక కంపెనీకి సీఈఓగా ఎదిగిన క్రమాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్, అంగ్ల విభాగాధిపతి శ్రీనివాసరావులు మాట్లాడారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ సుదర్శనం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అయోధ్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరెడ్డిని సన్మానించారు.



మాట్లాడుతున్న జ్యోతిరెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ **ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట**

గజ్వేల్‌రూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బెజుగామ, శేరుపల్లి గ్రామాల్లో సోమవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బెల్దె కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

◆ **బెజ్జంకిలో డీఎల్‌పీఓ విచారణ**

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలోని సర్వే నంబర్ 606లో అక్రమంగా భవన నిర్మాణం చేపట్టారని లోకాయుక్తలో చేసిన ఫిర్యాదుపై సోమవారం డీఎల్‌పీఓ రాజీవ్‌కుమార్ విచారణ చేపట్టారు. నిర్మాణం పనులను పరిశీలించిన అనంతరం గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. వివరాలను డీపీఓ, కలెక్టర్‌లకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, ఫిర్యాదుదారుడు బాబు తదితరులున్నారు.

◆ **మహిళా సదస్సును జయప్రదం చేయండి**

గజ్వేల్‌రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన మహిళా సదస్సును జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయం వద్ద మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జోన్ కన్వీనర్ నరేందర్ పాల్గొన్నారు.

◆ **మల్లికార్జునస్వామికి పూజలు**

దుబ్బాకరూరల్: మండలంలోని పోతారం గ్రామంలో మేడలమ్మ, కేతమ్మ సమేత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షుడు సల్కం మేల్లేశం తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

గజ్వేల్: గజ్వేల్‌లో తాము ప్రారంభించిన ఉచిత పోటీ పరీక్షల ఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని టీవైఆర్ ఫౌండేషన్ చైర్మన్ టీ.రాజు కోరారు. సోమవారం కోచింగ్ తీరును పరిశీలించిన అనంతరం అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షుడు మతిన్ పాల్గొన్నారు.

◆ **ఘనంగా పాఠశాల వార్షికోత్సవం**

దుబ్బాకటౌన్: దౌల్తాబాద్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ నర్సవ్వ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

◆ **వజ్రోత్సవాలకు ఆహ్వానం**

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకలకు రావాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, కమిషనర్ శ్వేత, డీసీపీ మహేందర్‌లకు కలిసి ఆహ్వాన పత్రికను అందించినట్లు సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ తెలిపారు. బాలవికాస సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ ఉన్నారు.

◆ **రైతు సంక్షేమమే లక్ష్యం**

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కవిత, సర్పంచ్‌లు లక్ష్మీ, యాదవరెడ్డి, ఉపసర్పంచ్ మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలంలోని అంతక్కపేట గ్రామం నుంచి చిన్న గుబ్బడి వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.50కోట్లు మంజూరు చేయడంపై సోమవారం జెడ్పీటీసీ మంగ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ లావణ్య రాజిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.